క్లుప్తంగా

కేసీఆర్ కాలనీలో హెల్త్ క్యాంప్



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని కేసీఆర్‌కాలనీలో గురువారం అడ్డగుంటపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ముందుగా జ్వరం, జాండీస్ లక్షణాలతో పాటు గుండెపోటుతో మృతి చెందిన దీపక్ తల్లిని మెడికల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.స్నేహలత కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో అవసరమైన వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. సీవో అనిత, ఏఎన్‌ఎంలు కె.పద్మ, శారద, స్వప్న, మల్లమ్మ, జె.పద్మ పాల్గొన్నారు.

కాలేజ్ గ్రౌండ్ శుభ్రం



సుల్తానాబాద్: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు వాకర్స్, క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రమేశ్ వివరించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న గ్రౌండ్‌తో పాటు ఓపెన్ జిమ్‌కు గురువారం మరమ్మతు చేయించారు. వాకింగ్ ట్రాక్‌పై చదును చేయడంతో పాటు పిచ్చిమొక్కలను తొలగించారు. మున్సిపల్ ఏఈ రాజ్‌కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, జవాన్ రాజ్‌కుమార్, కుమార్ పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న టిప్పర్ల అడ్డగింత



టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

జూలపల్లి: మండలంలోని చీమలపేట బోర్ల నుంచి ప్రభుత్వ అనుమతి తీసుకోకుండానే అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న టిప్పర్లను గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ గ్రామం నుంచి టిప్పర్లలో తరలిస్తున్న మట్టిని అక్రమార్కులు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామ సమీపం నుంచి మట్టిని తరలిస్తున్న టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తులకు, అధికారులకు తెలియకుండా రాత్రికి రాత్రే ఎర్రమట్టిని తరలించి కోట్లు సంపాదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరలిస్తున్న మట్టిని రోడ్డుపై కూలగొట్టే వరకు టిప్పర్లను వదిలి పెట్టేదిలేదని గ్రామస్తులు ఆందోళన చేయడంతో మట్టిని అక్కడే వదిలేసి వెళ్లారు. గ్రామస్తుల ఫిర్యాదుతో ఆర్‌ఐ ప్రసాద్ విచారణకు వెళ్లగా, గ్రామస్తులు వివరాలు చెప్పారు. నాయకులు లచ్చయ్య, యాదగిరి రాజయ్య, వెంకటస్వామి, శంకరయ్య, బీరయ్య, రాజేశం, శంకర్, హరీశ్ ఉన్నారు.

పైపులైన్ లీకేజీలకు మరమ్మతు



సాక్షి ఎఫెక్ట్..

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా పోతన కాలనీ సింగరేణి కార్మిక కుటుంబాలకు సింగరేణి యాజమాన్యం అందిస్తున్న గోదావరి నది తాగునీటి పైపులు లీక్ అవుతంది. దీనిపై ఈనెల 4న 'సాక్షి'లో పైపులైన్ లీకేజీ...తాగునీరు వృథా శీర్షికన కథనం ప్రచురితమైంది. ఆర్జీ–2 సింగరేణి అధికారులు స్పందించారు. గురువారం పోతనకాలనీ ఏరియాలోని పలు ప్రాంతాల్లో పైపులైన్‌లకు మరమ్మతు చేశారు. 17ఏళ్ల క్రితం నిర్మించిన పైపులైన్ అండర్ లాక్ సిస్టంను తొలగించి ప్రస్తుత పైపులైన్‌ను ఆధునీకరణ పద్ధతిలో నిర్మించాలని పోతనకాలనీ వాసులు కోరుతున్నారు.

వైభవంగా చండీయాగం

మంథని: మంథనిలోని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి నివాసంలో గురువారం చండీయాగం నిర్వహించారు. వేద బ్రాహ్మణులు యాగం వైభవంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తీసుకుంటాం

- మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి



జ్యోతినగర్: అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

జ్యోతినగర్: ఇంటింటా అవగాహన, 100 రోజుల కార్యచరణ ప్రణాళిక వేగవంతంగా కొనసాగుతోంది. ఎన్టీపీసీ రామగుండం ప్రాంతంలో రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లో ఇంటింటా తిరుగుతూ చేపట్టిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం తడి, పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్త భవనాలకు ఆస్తి పన్ను మదింపు చేశారు. ఆర్‌వో ఆంజనేయులు, ఆర్‌ఐ శంకర్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, నాగభూషణం, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నాలాలో పూడిక తొలగింపు

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ఫైవింక్లయిన్ మేజర్ నాలాలో నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది గురువారం పూడిక తొలగించారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఆర్‌వో ఆంజనేయులు, ఆర్‌ఐ శంకర్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, నాగభూషణం, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి



చేనేత కార్మికులను సన్మానం

సుల్తానాబాద్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసి సత్తా చాటాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఐకమత్యంగా ఉండి ముందుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పరంగా అమలయ్యే సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించాలని కోరారు. అనంతరం చేనేత కార్మికులను, మహిళలను సత్కరించారు. పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గుండా మురళి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ సామల యమునను సత్కరించారు. ప్రధాన కార్యదర్శి అయిల రమేశ్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, ప్రధాన కార్యదర్శి తుమ్మ రాములు, పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి గాదాసు రవి, సుంక మహేశ్, ఎల్లె రాజు, దూడం లింగమూర్తి, జిల్లా సంఘం నాయకులు పెగడ పర్శరాములు, ఆడెపు చంద్రమౌళి, చిప్ప భాస్కర్, భూర్ల ధనుంజయ్, ఏజీపీ దూడం ఆంజనేయులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధి మాటేటి శ్రీనివాస్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు దూడం రమేశ్, వర్తక సంఘం నాయకులు వెంగళ లింగమూర్తి, సుంక చంద్రయ్య, కామని వెంకటరమణ, రమేశ్, శ్యాంసుందర్, శ్రీనివాస్, వెంకటేశ్, భిక్షపతి, చందు, సురేశ్ పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై దృష్టిసారించాలి



ఎలక్ట్రిక్ ఆటో అందిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లిరూరల్: వాతావరణంలో కాలుష్యం నియంత్రించి, పర్యావరణ హితం కోసం దోహదపడే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వైపు దృష్టిసారించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. పెద్దపల్లి మండలం కనగర్తికి చెందిన గంగాభవాని గ్రామైక్య సంఘంలోని ధనలక్ష్మి స్వశక్తి సంఘ సభ్యురాలు ఎడెల్లి రజితకు స్త్రీనిధి ద్వారా రూ.3లక్షల రుణం అందించగా ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలు చేయడం అభినందనీయమన్నారు. స్వశక్తి సంఘాల సభ్యులు మైక్రోఫైనాన్స్ వారి బారిన పడకుండా స్త్రీనిధి నుంచి రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. డీఆర్‌డీవో కాళిందిని, అడిషనల్ డీఆర్‌డీవో రవీందర్, మేనేజర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

'నేను నిన్ను రక్షిస్తా... నీవు నన్ను రక్షించు'



వృక్షానికి రాఖీ కడుతున్న ఏసీపీ, హెచ్‌ఎం

రామగుండం: పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలను హెచ్‌ఎం శారద నేతృత్వంలో నిర్వహించారు. 'నేను నిన్ను రక్షిస్తా.. నీవు నన్ను రక్షించు..' అనే నినాదంతో స్కూల్ ప్రాంగణంలోని వృక్షాలను రంగులతో అలంకరించారు. చెట్లకు పూలతో తయారు చేసిన రాఖీలను గోదావరిఖని ఏసీపీ రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కట్టారు.

టూటౌన్ పోలీస్‌స్టేషన్ తనిఖీ



కేసుల నమోదు పరిశీలిస్తున్న డీసీపీ కరుణాకర్, ఏసీపీ రమేశ్

యైటింక్లయిన్ కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సీసీటీఎన్‌ఎస్ రిసెప్షన్‌లో నమోదు చేసిన కేసుల వివరాలు, నమోదు పద్ధతిని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. గోదావరిఖని ఏసీపీ రమేశ్, టూటౌన్ సీఐ ఎస్.ప్రసాద్‌రావు, రెండో సీఐ లింగమూర్తి, కమాన్‌పూర్ ఎస్సై ప్రసాద్, టూటౌన్ ఎస్సై అహ్మదుల్లా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఈఎంఎం కోసం ఇంటర్వ్యూ

గోదావరిఖని: ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3లో ఉన్న జనరల్ అసిస్టెంట్‌లకు గురువారం ఇంటర్వ్యూ నిర్వహించారు. కేటగిరీ–1 నుంచి జనరల్ అసిస్టెంట్ హెచ్‌ఈఎంఎంల అర్హత కలిగిన ఉద్యోగులకు బేస్‌వర్క్ షాప్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలో 62 జనరల్ అసిస్టెంట్ హెచ్‌ఈఎంఎం ఖాళీలకు గాను అర్హత కలిగిన 16 మంది జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు పి.అరవింద్‌రావు, మురళీకృష్ణ, రాజాజీ, రామకిషోర్, వంశీధర్, అజీజ్ పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహణపై సమీక్ష

రామగిరి: ఆర్జీ–3 ఏరియాలోని జీఎం కార్యాలయంలో నిర్వహించనున్న స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహణపై గురువారం అధికారులతో జీఎం సుధాకర్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. వేడుకలకు వచ్చే వారికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎంలు బండి సత్యనారాయణ, ఎం.రాంమోహన్, ప్రాజెక్టు అధికారులు జె.రాజశేఖర్, సీ.హెచ్.వెంకటరమణ, ప్రవీణ్ వి.ఫాంటింగ్, పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం పాల్గొన్నారు.

మెడికల్‌బోర్డు ఏర్పాటు చేసి అన్‌ఫిట్ చేయండి

గోదావరిఖని: మెడికల్ బోర్డులో గతనెల జూలై 31న అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అన్యాయం జరిగిందని, మళ్లీ మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి అన్‌ఫిట్ చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ కోరారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ సీఎండీ బలరాంను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. 55మందిని మెడికల్ బోర్డుకు పిలవగా కేవలం ఐదుగురిని మాత్రమే అన్‌ఫిట్ చేశారని, అనారోగ్యంతో బాధపడుతున్న మిగతా వారిని కూడా అన్‌ఫిట్ చేయాలన్నారు. స్ట్రక్చర్ మీటింగ్‌లో యాజమాన్యం ఒప్పుకున్న డిమాండ్ల అమలు కోసం సర్క్యులర్‌లు జారీ చేయాలన్నారు.

వృక్షాబంధన్



చెట్టుకు రాఖీ కడుతున్న మహిళలు

జ్యోతినగర్: చెట్లు లేకుంటే జరిగే నష్టాన్ని గుర్తించాలని అంటున్నారు పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన ప్రకృతి ప్రేమికులు. శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు గురువారం రక్షాబంధన్‌ను వినూత్నంగా వృక్షాబంధన్‌గా నిర్వహించారు. చెట్టుకు బొట్టు పెట్టి, హారతి పట్టి రాఖీలు కట్టినట్లు సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

• 12న ఓదెల మల్లన్న హుండీ లెక్కింపు

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో 12న ఉదయం 9గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఆలయ ఈవో బి.సదయ్య తెలిపారు. భక్తులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సాహవంతులు హుండీ లెక్కింపులో పాల్గొనాలని ఈవో కోరారు.

• నర్సయ్యపల్లెలో తల్లిపాల వారోత్సవాలు

సుల్తానాబాద్ రూరల్: మండలంలోని నర్సయ్యపల్లెలో గురువారం లయన్స్ క్లబ్ నేతృత్వంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. బాలింతలకు పోషకాహారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల్‌రావు, కోఆర్డినేటర్ ప్రవీన్‌కుమార్, మాటేటి శ్రీనివాస్, భూమేశ్ పాల్గొన్నారు.

• గురుకుల విద్యార్థులకు అవగాహన

గోదావరిఖనిటౌన్: నగరంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులకు షీటీం ఇన్‌చార్జి ఎస్సై లావణ్య గురువారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. వేధింపులకు గురైతే 63039 23700 నంబర్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. షీటీం సభ్యులు మౌనిక, స్నేహలత, సురేశ్, ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

• కనగర్తిలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ఓదెల: మండలంలోని కనగర్తిలో ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

• కనకం అంకూస్ వర్ధంతి సభ

గోదావరిఖనిటౌన్: డప్పు నాట్యాచార్యులు, జనరంజని కళా సంస్థ వ్యవస్థాపకుడు కనకం అంకూస్ వర్ధంతి సభను కనకం కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని ఎస్సీ, ఎస్టీ స్ఫూర్తి భవన్‌లో నిర్వహించారు.

• నులి పురుగును నివారిద్దాం

ఎలిగేడు: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం 11న ఉన్నందున మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ముందస్తు అవగాహన సమావేశం మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా ఆధ్వర్యంలో జరిగింది. ఆరోగ్యవంతమైన పిల్లలకోసం నులిపురుగును నిర్మూలించేందుకు ప్రతీఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంఈవో నరేంద్రచారి, ఎంపీవో కిరణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూర్యకళ, హెచ్‌ఎంలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

• కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి అన్నారు. మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం ఆర్జీ–3 ఏరియాలోని ఆయా గనుల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. పిట్ సెక్రటరీలు మనోహర్, కె.ఎస్.చారి, సెంట్రల్ కమిటీ సభ్యులు రామరావు, కుమార్‌స్వామి, రాజ్‌కుమార్‌గౌడ్, కుమార్ పాల్గొన్నారు.

• రహదారి పనులు ప్రారంభం

కమాన్‌పూర్: మండల కేంద్రం నుంచి పెంచికల్‌పేట గ్రామం చౌరస్తా వరకు చేపట్టే రహదారి పనులు గురువారం నుంచి ప్రారంభమైనట్లు పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు తెలిపారు. రహదారి విస్తరణ పనులకు సుమారు రూ.4కోట్లు మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేయించారు. రహదారి పనులు ప్రారంభించడం లేదని ఇటీవల భాస్కర్‌రావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను మంత్రి ఆదేశించడంతో పనులు ప్రారంభించారు.

• పాండవులకు మొక్కులు

ధర్మారం: సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని కొత్తూరు గ్రామస్తులు గురువారం గ్రామ శివారులోని పంచ పాండవులకు ఆలయంలో మొక్కులు చెల్లించారు. గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులు డప్పులతో ఆలయం వరకు వెళ్లి వర్షాలు కురవాలని పంటల పండాలని కోరారు.

• కనీస వేతనం చెల్లించాలి

పెద్దపల్లిరూరల్: జిల్లాలో మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేశ్, రాజేశ్వర్, వరలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. కనీస వేతనం రూ.10వేలకు పెంచాలని, అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్న తరహాలో నిత్యావసర సరుకులు, గ్యాస్‌సిలిండర్లు అందించాలన్నారు. నాయకులు కళావతి, లక్ష్మి, రమేశ్, సుమలత, విజయ తదితరులున్నారు.

• ఎస్సీ కమిషన్ సభ్యున్ని కలిసిన ఎమ్మెల్యేలు

గోదావరిఖని: జాతీయ ఎస్సీకమిషన్ సభ్యుడు వి.రాంచందర్‌ను గురువారం ఢిల్లీలో ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజ్‌ఠాకూర్, విజయరమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. నిధుల మంజూరు, సామాజిక న్యాయం విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

• ఉరుములు, పిడుగులతో వర్షం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గంట పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పెద్దబొంకూర్‌లో తాటిచెట్టుపై పిడుగు పడి మంటలు లేచాయి. పెద్దపల్లిలో 13.8 మి.మీ వర్షపాతం నమోదైంది.

• మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలి

పెద్దపల్లిరూరల్: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్ అన్నారు. పెద్దపల్లిలో గురువారం ఎస్‌ఈ గంగాధర్‌తోకలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సింగరెడ్డిపల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభావిత గ్రామమైన ఆర్జీ–1 ఏరియా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లిలో గురువారం ఆర్జీ–1 సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులతో పాటు సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్యంపై సింగరేణి యజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ ఆదేశాల మేరకు ఏసీఎంఓ డాక్టర్ అంబిక సూచనలతో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ వారి సిబ్బందితో కలిసి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 125మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. సీనియర్ పీవో హనుమంతరావు, డాక్టర్ ఉదయ్‌కుమార్, వైద్య సిబ్బంది, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

సింగరేణిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి సంస్థలో నెలకొన్న కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఐఎన్‌టీయూసీ నాయకులు పేర్కొన్నారు. ఆర్జీ–1, 2 ఏరియాలో గురువారం నల్లబాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ మార్చాలని, జులై 31న జరిగిన మెడికల్ బోర్డు రద్దుచేసి తిరిగి నిర్వహించాలన్నారు. అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్‌మెన్‌లు, ఈపీ ఆపరేటర్లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, సొంతింటి కల నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్జీ–1 ఏరియాలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ధర్మపురి, దాస్, సదానందం పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో..

సింగరేణిలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని ఆర్జీ–2 ఏరియాలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు బదావత్ శంకర్ నాయక్, అక్రం, కొత్త సత్యనారాయణరెడ్డి, ఐరెడ్డి సంపత్‌రెడ్డి, సలిగాం మల్లేశ్, తోకల సమ్మయ్య, అశోక్, కొంగర రవీందర్ పాల్గొన్నారు.

రక్షణ తర్వాతే ఉత్పత్తిపై దృష్టి

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–2, 2ఏ గనిని జీఎం లలిత్‌కుమార్ గురువారం సందర్శించారు. గనిలోని 2వ సీమ్‌లోని 13/2ప్యానెల్‌ను పరిశీలించారు. జీడీకే–2ఏ సెక్షన్ జీవితకాలం పెంచేందుకు తీసుకోవాల్సిన భద్రత చర్యలు, 1వ సీమ్ తిరిగి తెరిచేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. రక్షణ చర్యలు పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జీఎం వెంట గని ఏజెంట్ డి.రమేశ్, అధికారులు టి.శంకర్, హరీశ్ ఉన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో పర్యటన



సన్మానిస్తున్న జీఎం బండి వెంకటయ్య

గోదావరిఖని: కార్పొరేట్ ఎడ్యుకేషన్ జీఎం మురళీధర్‌రావు గురువారం ఆర్జీ–2 ఏరియాలో పర్యటించారు. ఏరియాలో ఏర్పాటు చేసిన సీబీఎస్‌ఈ విద్యకు సంబంధించిన విషయాలను చర్చించారు. మొదటిసారి ఏరియాకు వచ్చిన ఎడ్యుకేషన్ జీఎంను ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య సన్మానించారు. అనంతరం సీఈఎస్ఈ పాఠశాలను తనిఖీ చేశారు. ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్, అధికారులు నెహ్రూ, ధనుంజయ్, మురళీకృష్ణ పాల్గొన్నారు.



ధర్మారం: పత్తిపాక పాఠశాలలో..



సుల్తానాబాద్‌లో..



కాల్వశ్రీరాంపూర్ వేదవ్యాస హైస్కూల్‌లో..



కమాన్‌పూర్: జూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో..

పాఠశాలల్లో ముందస్తు రాఖీ వేడుకలు

ధర్మారం: మండలంలోని పత్తిపాక, రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీ కట్టారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్, తల్లిదండ్రుల దీవెనలు తీసుకునే కార్యక్రమం నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో బీజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ నేతృత్వంలో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు రాఖీలు కట్టారు.

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. హెచ్‌ఎం సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



మంథనిరూరల్: గుంజపడుగులో..



జూలపల్లి: కార్మికులకు సన్మానం

మంథనిరూరల్/కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి/ధర్మారం/ఓదెల/ఎలిగేడు: పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లావ్యాప్తంగా జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. మగ్గం చక్రాన్ని పూలతో అలంకరించి, మార్కండేయ స్వామికి పూలమాల వేసి వేడుకలు జరుపుకున్నారు. సీనియర్ చేనేత కార్మికులను చేనేత వస్త్రాలతో సన్మానించారు.

వానలు కురవాలె.. పంటలు పండాలె



మంథనిరూరల్: వానలు కురియాలి.. పంటలు పండాలంటూ మంథని మండలం సూరయ్యపల్లి గ్రామస్తులు గురువారం కప్పతల్లి ఆటాడారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో మహిళలు 108 బిందెలతో స్వామివారికి జలాభిషేకం చేశారు. అనంతరం కప్పతల్లిని భుజంపై మోస్తూ బిందెలతో నీళ్లపోస్తూ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

బీసీలపై కాంగ్రెస్ కపట నాటకం

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ కపటనాటకం అడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలారపు పర్వతాలు ఆరోపించారు. పెద్దపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీల సాకుతో ముస్లింలకు మరో 10శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు. నాయకులు రాకేశ్, రమేశ్, రాజగోపాల్, సంపత్‌రావు, ఈర్ల శంకర్, ఉప్పు కిరణ్, సతీశ్, రాజు, మధుకర్, హరీశ్, షిండే, శివసాయి, వేణు ఉన్నారు.